
www.kalamjyothi.com
# కలంజ్యోతి
రేపటి కోసం
బుధవారం
21మే 2025

విలేఖరులు కావలెను


కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.
సెల్ : 9494 009 003


## సుధర్మ భవన్‌లో 4 హార్డ్ డిస్క్‌లు మాయం

### రాజ్‌భవన్ ఉద్యోగి శ్రీనివాస్ తీసినట్లుగా గుర్తింపు




# రాజ్‌భవన్ లో చోరీ

- నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- భద్రతపై అనుమానాలు
- మహిళను వేధించిన కేసులో గతంలోనూ అరెస్ట్
- మహిళా ఉద్యోగి ఫొటోలు మార్ఫింగ్ చేసిన శ్రీనివాస్
- కంప్యూటర్‌లో ఇంకా ఫొటోలు ఉన్నాయంటూ బెదిరింపులు
- చోరీ తర్వాత మరో హార్డ్ డిస్క్ అమర్చిన వైనం
- హార్డ్‌వేర్ ఇంజినీర్‌గా పని



**కలంజ్యోతి, హైదరాబాద్:** నిత్యం హై సెక్యూరిటీతో, సీసీ కెమెరాల నిఘాలో ఉండే రాజ్‌భవన్‌లో ఓ అంగతకుడు చోరీకి పాల్పడ్డాడు. రాజ్ భవన్ సుధర్మ భవన్‌లో విలువైన హార్డ్ డిస్క్‌లు ఎత్తుకెళ్లాడు. మే 14న రాత్రి హెల్మెట్ ధరించి వచ్చిన వ్యక్తి సుధర్మ భవన్‌లో మొదటి అంతస్తులో ఉన్న కంప్యూటర్ రూమ్‌లోకి వెళ్లినట్లు సీసీటీవీల్లో గుర్తించారు. రాజ్‌భవన్ చోరీ కేసులో మరో ట్విస్ట్ బయటపడింది. తోటి మహిళా ఉద్యోగిని ఫొటోలు మార్ఫింగ్ చేసి రాజభవన్ ఉద్యోగి భయభ్రాంతులకు గురిచేసినట్లు పోలీసులు విచారణలో బయటపడింది. రాజ్‌భవన్ లో చోరీ కేసులో నిందితుడిని పంజాగుట్ట పోలీసులు రెండు సార్లు అరెస్ట్ చేశారు. మార్ఫింగ్ ఫొటో విషయంలో మొదటి సారి అరెస్ట్ చేయగా.. రెండో సారి రాజభవన్ లోని హార్డ్ డిస్క్ చోరీ కేసులో నిందితుడిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సస్పెండ్ అయినప్పటికీ సెక్యూరిటీని మాయ చేసి నైట్ టైంలో ఎంట్రీ ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. అయితే ఆ ఉద్యోగి వారంలో రెండు సార్లు అరెస్ట్ కావడం సంచలనం రేపుతోంది.

**మహిళతో అసభ్య ప్రవర్తన**

రాజ్ భవన్‌లో ఉద్యోగం చేస్తున్న శ్రీనివాస్ తన తోటి మహిళకు కొన్ని మార్ఫింగ్ ఫొటోలను చూపించాడు. ఎవరో తనకు ఈ ఫొటోలు పంపిస్తున్నాడు జాగ్రత్త అని చెప్పాడు. ఇంకా చాలా ఫొటోలను తన సిస్టంకు కూడా పంపించా

2లో

**కలం జ్యోతి నర్సంపేట**



జమ్ముూకశ్మీర్ లో నర్సంపేటకు చెందిన ఆర్మీ జవాను సంపంగి నాగరాజు తుపాకితో కాల్చుకుని ఆత్మహత్య.కుటుంబ సమస్యల వల్లే నాగరాజు ఆత్మహత్యకు పాల్పడినట్లు బంధువుల ఆరోపణ. నాగరాజు భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించిన ఆర్మీ అధికారులు.



## ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి

**కలం జ్యోతి ఇల్లంతకుంట** మండలంలోని పొత్తూరు గ్రామంలో రైతులు ధాన్యం కొనుగోలు చేయాలని ధర్నా చేయగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా సిద్ధం వేణు మాట్లాడుతూ ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు సాగడం లేదని, గన్నీ సంచుల కొరత ఉందని, లారీలు సక్రమంగా రావడం లేదన్నారు.ఒకపక్క గాలివాన రాళ్ళ వానలు పడుతున్న సందర్భంలో రైతులు బిక్కుబిక్కు అంటూ కాలం వెళ్లదీసే దుస్థితి వచ్చిందన్నారు .ప్రభుత్వ జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.
మరో ఐదు రోజుల్లో రోహిణి కార్తె ప్రారంభం అవుతుందని,రైతులు వరినార్లు పోసుకునే సమయం వచ్చిన కూడా యాసంగి ధాన్యం కల్లాల్లోనే ఉందని అన్నారు.వర్షాలు కురిస్తే ధాన్యం మొలకెత్తే అవకాశం ఉందని,స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్పందించి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని అన్నారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిద్ధం శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ పట్నం అశ్విని శ్రీనివాస్ BRS పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కదురు శేఖరైతులు చెరుకు రాజు, రోండ్ల నారాయణరెడ్డి, రోండ్ల మల్లారెడ్డి, కొలుపుల రాజయ్య, సిద్ధం నరసయ్య, వడియాల గోవర్ధన్ రెడ్డి, బొంపల్లి సాంబశివరెడ్డి, వడియాల మోహన్ రెడ్డి. దామెర గౌరయ్య. దామెర రాజయ్య.కదురు రవి, గుంటి అంజయ్య, సిద్ధం సాగర్, జేరిపోతుల రాజమల్లయ్య, ఆకుల మహేష్, బండారి మహేష్, సిద్ధం శ్రీనివాస్, పోలే శివ, ఒట్టే తిరుపతి, తోడేటి సతీష్, ఒట్టే అజయ్, బండారి అనిల్, గుంటి తిరుమల్, మామిడి శంకర్, శనిగరపు మల్లేశం. తదితర రైతులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

**కలం జ్యోతి , మల్యాల :** మండల కేంద్రంలో మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చేతుల మీదుగా మండలానికి చెందిన పలు గ్రామాల కళ్యాణ లక్ష్మి చెక్కులు 38 లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్, దారం ఆది రెడ్డి ,వెల్మ లక్ష్మారెడ్డి, జిల్లా యువజన అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగరపు తిరుపతి, సింగిల్ విండో చైర్మన్లు ముత్యాల రామలింగ రెడ్డి, తొట్ల చంద్రశేఖర్, మేక లక్ష్మణ్, కంచర్ల లక్ష్మణ చారి, సంత ప్రకాష్ రెడ్డి, కనకట్ల జలంధర్ ,స్వామి రెడ్డి ,సతీష్ రెడ్డి, కటుకూరి ప్రశాంత్ , నక్కా అనిల్, ముప్పారపు సాగర్, బివి రమణ, కిషన్ రెడ్డి , వెంకటేష్, కట్కం వినయ్, శ్రీ కోటి శ్రీకాంత్, ఎండి ఇమామ్, ప్రసాద్, చెట్పల్లి, నరేష్ ,మల్లయ్య, మరాఠి గంగారెడ్డి, దిండు ప్రవీణ్ ,రామగిరి మురళి , శ్రీకాంత్, చిరుత మారుతి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్‌భవన్ లో చోరీ




డని భయపెట్టాడు. దాంతో కలవరానికి గురైన మహిళ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు..ఆ మార్ఫింగ్ ఫొటోలను శ్రీనివాస్ పంపించాడని తేల్చారు. దాంతో వెంటనే శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసి వారం కింద రిమాండ్‌కు పంపారు. ఈ ఘటనతో రాజ్‌భవన్ అధికారులు శ్రీనివాస్‌ను సస్పెండ్ చేశారు. జైలుకు వెళ్లిన శ్రీనివాస్ రెండు రోజుల తర్వాత బెయిల్‌పై విడుదలయ్యాడు.

**జైలు నుంచి రాగానే చోరీ**

జైలు నుంచి వచ్చిన అతడు రాత్రి సమయంలో సెక్యూరిటీని మభ్యపెట్టి రాజ్ భవన్ లోపలికి వెళ్లాడు. తన కంప్యూటర్‌లో ఉన్న హార్డ్ డిస్క్‌ను చోరీ చేసుకుని వెళ్లిపోయాడు. ఈ సంఘటనపై పోలీసులకు రాజ్ భవన్ అధికారులు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేసిన అధికారులు సీసీ కెమెరాల ద్వారా శ్రీనివాస్ చోరీని గుర్తించారు. అతడిని అరెస్ట్ చేసిన పోలీసులు హార్డ్ డిస్క్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆ హార్డ్ డిస్క్‌లో మహిళకు సంబంధించిన ఫొటోలు ఉండడంతో ఆ సాక్ష్యాలను డిలీట్ చేసే ప్రయత్నంలో చోరీకి పాల్పడ్డాడని తెలిసింది. దాంతో శ్రీనివాస్‌ను పోలీసులు రెండో సారి జైలుకు పంపారు.

**ఫైళ్ల మాయంపై విచారణ**

రాజ్‌భవన్‌లో జరిగిన చోరీ కీలక హార్డ్ డిస్క్‌లు, ఫైళ్లు మాయం అయినట్లు ప్రచారం జరిగింది. అయితే ఫైళ్ల మాయంపై పంజాగుట్ట ఏసీపీ మోహన్ కుమార్ వివరణ ఇచ్చారు. రాజ్ భవన్‌లో పనిచేసే ఓ మహిళ.. తన ఫొటోలను ఐటీ ఉద్యోగి శ్రీనివాస్ మార్ఫింగ్ చేసినట్లు తెలిపారు. మహిళ ఫిర్యాదు మేరకు ఈనెల 12న శ్రీనివాస్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామని.. ఈ ఘటన తర్వాత శ్రీనివాస్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారన్నారు. మార్ఫింగ్ చేసిన ఫొటోలు, వీడియోలు ఉన్న హార్డ్ డిస్క్‌ల కోసం శ్రీనివాస్ మళ్లీ రాజ్ భవన్‌కు 14న వచ్చాడని.. హెల్మెట్ ధరించి హార్డ్ డిస్క్‌లను దొంగలించాడన్నారు. దానిపై దర్యాప్తు చేసి శ్రీనివాస్‌పై మరో కేసు నమోదు చేశామని.. 15న అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించామని తెలిపారు. రాజ్ భవన్‌లో ఎలాంటి డాక్యుమెంట్లు, ఫైల్స్ చోరీ అవ్వలేదని.. రాజ్ భవన్‌లో ఎలాంటి బయట వ్యక్తుల చోరీ జరగలేదని ఏసీపీ మోహన్ కుమార్ స్పష్టం చేశారు.

**భద్రతపై అనుమానాలు**

తెలంగాణ రాజ్‌భవన్‌లో జరిగిన చోరీ ఘటన ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. రాజ్‌భవన్ వంటి అత్యంత భద్రతా ప్రాంతంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం ప్రభుత్వ భద్రతా వ్యవస్థపై సందేహాలను కలిగిస్తోంది. రాజ్‌భవన్‌లో జరిగే కీలక సమావేశాలు, ప్రభుత్వ నిర్ణయాలు, ఇతర సున్నితమైన సమాచారం ఈ హార్డ్ డిస్క్ ల్లో ఉండే అవకాశాలు ఉన్నాయి. ఈ డేటా తొలగించడం వల్ల ప్రభుత్వ రహస్యాలపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉన్నది. రాజ్‌భవన్‌లో జరిగే కీలక సమావేశాలు, ప్రభుత్వ నిర్ణయాలు, ఇతర సున్నితమైన సమాచారం ఈ హార్డ్‌డిస్క్ లలో ఉండే అవకాశం ఉన్నది. ఈ డేటా దొంగిలించడం ప్రభుత్వ రహస్యాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉన్నది.

# తెలంగాణ పటిష్టంగా వాల్టా చట్టం అమలు

- మంత్రి సీతక్క
- వారం పాటు గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేక డ్రైవ్



**కలంజ్యోతి, హైదరాబాద్ :** తెలంగాణలో వాల్టా చట్టాన్ని పటిష్టంగా అమలు చేస్తామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ప్రస్తుతం భూగర్భ జలాలు ప్రమాదకర స్థాయిలో తగ్గుతున్న గ్రామాలు, పట్టణాల్లో వారం రోజులపాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అవగాహన కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో వాల్టా అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి సీతక్క అధికారులకు దిశానిర్దేశం చేశారు. మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వాల్టా అథారిటీలను నియమించాలని సూచించారు. వర్షపు నీరు వృథా కాకుండా సంరక్షించాలని, దీనిలో భాగంగా ఇంకుడు గుంతల నిర్మాణాన్ని తప్పనిసరి చేయాలన్నారు. అందుకోసం శాస్త్రవేత్తలు, నిపుణులు, పర్యావరణ వేత్తలతో కలిసి విధి విధానాలను రూపొందించాలని అధికారులకు సూచించారు. నీటి సంరక్షణపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరముందని ఆమె పేర్కొన్నారు. పాఠశాలలు, మార్కెట్ యార్డులను, రైతు వేదికల వద్ద నీటి సంరక్షణపై ప్రచారం చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. మన శరీరంలో ఉండాల్సిన నీటి శాతం తగ్గిపోతే ప్రాణాలకు ముప్పు ఉంటుందని, అదే తరహాలో భూగర్భ జలాలు అడుగంటితే సమస్త మానవాళికి ప్రమాదమని మంత్రి సీతక్క ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో గత పదేళ్ళుగా వాల్టా సమావేశాలను నిర్వహించకపోవం అన్యాయమన్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు స్థానిక ప్రభుత్వ యంత్రాంగంతో కమిటీలు వేసి సమావేశాలను నిర్వహించాలని ఆమె సూచించారు. వాల్టా, పర్యావరణ చట్టాలను ఉల్లంఘించిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ఆమె హెచ్చరించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి విధిగా వాల్టా అథారిటీలు సమావేశం కావాలన్నారు. వాల్టా చట్టం అమలును హైడ్రాకు వర్తింపు చేయడంతో పాటు నిధి ఏర్పాటు చేయాలని మంత్రివర్గానికి సిఫార్సు చేస్తామని మంత్రి సీతక్క చెప్పారు.







# భూభారతి ప్రజలకు అంకితం

- **రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
- **రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం దిశగా చర్యలు**
- **భూభారతి చట్టం దేశానికే ఆదర్శం**
- **అన్యాక్రాంత భూముల స్వాధీనం ఆపై పేదలకు కేటాయింపు**

**కలంజ్యోతి, పెద్దపల్లి :** రాష్ట్రంలో దశాబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకునేందుకే భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం, పెద్దపల్లి జిల్లాలో భూభారతి అవగాహనా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పెద్దపల్లి జిల్లాలో జరిగిన కార్యక్రమంలో ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ధరణి పోర్టల్ కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాలలో అధికారులు భూ సమస్యల పరిష్కారం పై అధ్యయనం చేసి, రెవెన్యూ చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. అసెంబ్లీలో తీర్మానం అయిన తర్వాత ప్రజల అభిప్రాయం సేకరించి, చట్టంలోని చిన్నచిన్న తప్పులను సవరించి ఏప్రిల్ 14వ తేదీ రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ జయంతి రోజున ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం భూభారత్ చట్టాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఇందులో భాగంగా మొదటి విడతలో రాష్ట్రంలోని 4 జిల్లాలలో 4 మండలాలను పైలట్ మండలాలుగా ఎంపిక చేసి, తదుపరి మిగిలిన 28 జిల్లాలలో పైలట్ మండలాలుగా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముందుగా ఎంపిక చేసిన 4 పైలట్ మండలాల్లో సమస్యలను జూన్ 2వ తేదీలోగా శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో పైలెట్ మండలం గా ఎంపికైన భీమారం మండలంలో 2,200 దరఖాస్తులు రాగా ఇందులో దాదాపు 1,100 దరఖాస్తులు సాదాబైనమాకు సంబంధించి ఉన్నాయని తెలిపారు. కోర్టు సెలవుల అనంతరం సమస్యలు పరిష్కరించి సాదా బైనమా దరఖాస్తులను పూర్తి చేస్తామని తెలిపారు. ధరణి 2020లో సాదా బైనమాలకు సంబంధించి ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కోర్టులకు వెళ్లవలసి వచ్చిందని, భూభారతి చట్టంలో ఈ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ స్థలాలు, రెవెన్యూ, అటవీ సంబంధిత భూములపై నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు శాఖలసంయుక్త సర్వే నిర్వహించి శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజల పక్షపాతి అని, జిల్లాలో ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న వారిలో అర్హులైన నిరుపేదలను గుర్తించాలని తెలిపారు. ధరణిలో సమస్యల పరిష్కారానికి అవకాశం లేకుండా ఉందని, భూభారతి చట్టంలో మండల తహసీల్దార్, రాజస్వ మండల అధికారి, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిల్లో సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. క్రింది స్థాయిలో సమస్య పరిష్కారంపై సంతృప్తి లేని పక్షంలో పై స్థాయిలో అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. రాబోయే రోజులలో రిజిస్ట్రేషన్ సమయంలో సరిహద్దులతో పాటు, సర్వేమ్యాప్‌లతో రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని, పట్టాదారు పాసుపుస్తకాలలో సైతం ఈ మ్యాప్ ను ఉంచడం జరుగుతుందని తెలిపారు. జూన్ 2 నుంచి తహసీల్దార్ స్థాయి అధికారులు మండల పరిధిలో పర్యటించి గ్రామాలలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని మంత్రి ప్రకటించారు, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేదని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఉన్నట్లుగానే ప్రతి రైతుకు భూధార్ కార్డు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి రైతుకు భూధార్ ఖాతా నెంబర్ ఇస్తామన్నారు. లావుని పట్టా, ఇనాం భూముల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అన్యాక్రాంతానికి గురైన పేదల భూములను వెనక్కి తీసుకొని పేదలకు అందించడం జరుగుతుందని తెలిపారు. అధికారులు ఎవరైనా ఉద్దేశపూర్వకంగా రైతులను ఇబ్బందులకు గురి చేస్తే, ఆ విషయం నిజమని తేలితే అట్టి అధికారిపై చర్యలు తీసుకుని అంశాన్ని కూడా చట్టంలో పొందుపర్చినట్లు తెలిపారు. అర్హత కలిగిన ప్రజలకు పూర్తి భద్రత కల్పించే విధంగా చట్టాన్ని తయారు చేశామన్నారు. దాన్ని అమలు చేసే బాధ్యత అధికారులదేనని మంత్రి అన్నారు. ప్రజా ప్రతినిధులు, ఎంతో మంది అధికారులు రైతు కుటుంబంనుండి వచ్చిన వారేనని, రైతుల కష్టాలను తొలగించేందుకు చిత్తశుద్ధితో పని చేయాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారులు భూ సమస్యలపరిష్కారంలో రెవెన్యూ ప్రతిష్టను పెంపొందించేలా పనిచేయాలని తెలిపారు.

## విజయశాంతి తో డి సి సి అధ్యక్షుని భేటీ



**కలం జ్యోతి, నిర్మల్:**తెలంగాణ శాసనమండలి సభ్యురాలు విజయశాంతిని హైదరాబాద్ లోని ఆమె నివాసంలో నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు.



## కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు అనుచితం

**కలం జ్యోతి, నిర్మల్:**

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని, వీటికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని వక్తలు అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిర్మల్ జిల్లా కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్స్ యూనియన్ భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. గాంధీ విగ్రహం ఎదుట జరిగిన ధర్నా అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా* యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుజాత మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను మరింతగా దూకుడుగా అమలు చేస్తోందని ఆరోపించారు. వందేళ్లలో సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో కేవలం 4 లేబర్ కోడ్‌లను తీసుకురావడం కార్మిక హక్కులకు పెద్ద ముప్పు అన్నారు. ప్రభుత్వ రంగ ఉద్యోగాలను కుదిస్తూ, పర్మినెంట్ ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్ట్, కన్సాలిడేటెడ్, ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ విధానాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. పీఎఫ్, గ్రాట్యుటీ, పెన్షన్ హక్కులను నెమ్మదిగా తొలగిస్తూ, కొత్తగా యూనిఫైడ్ పెన్షన్ స్కీం పేరుతో అన్యాయ విధానాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ, సమావేశ స్వేచ్ఛ, గేటు మీటింగ్లు, కరపత్రాల పంపిణీ వంటి వాటిని నిషేధిస్తూ కార్మిక సంఘాల కార్యకలాపాలపై ఆంక్షలు విధిస్తున్నారని ఆరోపించారు.



## ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**కలం జ్యోతి, జగిత్యాల:** క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని, ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలుకుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం జగిత్యాల క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివేకానంద మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న అండర్ 19 సెలెక్షన్ లో భాగంగా సమ్మర్ క్యాంపు ను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. ప్రతి ఓటమి మరో గెలుపునకు నాంది పలుకుతుందని, పోటీల్లో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. విద్య అనేది మనిషికి జ్ఞానాన్ని ఇచ్చి ఎలా మెరుగుపరుస్తుందో అదే విధంగా క్రీడలు కూడా మన జీవితానికి ఎన్నో పాఠాలు నేర్పిస్తాయన్నారు. విద్యతో పాటు క్రీడలు కూడా మనలో భాగస్వామ్యం అయినప్పుడు పరిపూర్ణత గల మనిషిగా అభివృద్ధి చెందుతారన్నారు. పట్టణంలో ఒక్కో జిమ్ రూ.14లక్షలతో పట్టణ నలు వైపులా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీ ఏర్పాటుతో నాణ్యమైన శిక్షణ, వసతులు తెలంగాణ రాష్ట్రము లో క్రీడలకు పెద్ద పీట అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మెట్టబట్టి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చుక్క నవీన్, మహేంద్రరావు, ప్రభాకర్ రావు, జిల్లా క్రికెట్ అసోసియేషన్ డైరెక్టర్ జలపతి, రౌతు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులను మోసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుని, రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి - బిఎస్పీ.

ఇ రోజు బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పీ) ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న, రాష్ట్ర EC మెంబర్ పృధ్వీరాజ్, నాగర్ కర్నూల్ అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ లు మాట్లాడుతూ నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట్ ప్రాంతాలకు చెందిన దాదాపు 30మంది రైతులు తమ కుటుంబ అవసరాల కోసం, వ్యక్తిగత అవసరాల నిమిత్తం భూములు రిజిస్ట్రేషన్ చేసి హైద్రాబాద్ ప్రాంతానికి చెందిన జగదీశ్వర్ రెడ్డి, మొక్క నరేందర్ కుమార్, స్వప్న, కౌశిక్ రెడ్డి, గణేష్ రెడ్డిలు స్థానికంగా ఉండే 11 మందిని మధ్యవర్తులుగా పెట్టి భూములు రిజిస్ట్రేషన్ చేసుకుని డబ్బులు ఇవ్వడం జరిగింది. ఇక్కడి వరకూ బాగానే ఉంది. కాకపోతే తీసుకున్న డబ్బులకు కాల పరిమితి ముగిసిన తర్వాత డబ్బులు తిరిగి ఇచ్చి, మా భూములు మళ్ళీ మాకు రిజిస్ట్రేషన్ చేయండి అంటే మీరు మాకు డబుల్ డబ్బులు ఇవ్వండి, 15 లక్షలకు 1 కోటి 20లక్షలు ఇవ్వండి, ఇంకొంతమందితో ఐతే డబ్బులు తీసుకుని కూడా భూములు రిజిస్ట్రేషన్ చేయడం లేదు. మధ్యవర్తులు చేతులు ఎత్తేశారు, ఓనర్లు ఏమో పేద రైతులను తిడుతూ, కొడుతూ భయబ్రాంతులకు గురి చేస్తున్నారు. ఏమైనా అంటే పరువు నష్టం దావాలు వేస్తామని బెదిరిస్తున్నారు. పేద రైతుల అమాయకత్వాన్ని, చేతగాని తనాన్ని ఆసరాగా చేసుకుని మోసం చేస్తున్న బడా బాబులు జగదీశ్వర్ రెడ్డి, మొక్క నరేందర్ కుమార్, స్వప్న, కౌశిక్ రెడ్డి, గణేష్ రెడ్డిలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ విషయాన్ని సివిల్ దావా అనీ చూడకుండా, మానవత్వ దృక్పథంతో స్పందించాలని కోరారు. అట్లాగే జిల్లా ఎస్పీ గారిని, జిల్లా కలెక్టర్ కార్యాలయం AO గారిని కలిసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. రైతులకు న్యాయం జరిగే వరకూ బిఎస్పీ పార్టీ పోరాడుతుందని అన్నారు. అట్లాగే స్థానికంగా అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని ఎంఎల్సీ, ఎమ్మెల్యే పరిష్కరించాలని అడిగారు. కబ్జా స్థలాలు, కబ్జా భవనాలు కబ్జా దారుల చేరనుండి విడిపించాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంఎల్ఏ ఎంజేఆర్ 99ఏండ్లు లీజు తీసుకున్న స్థలాలను ప్రభుత్వం తిరిగి తీసుకోవాలని కోరారు. పాత మార్కెట్ యార్డ్ ను కూడా కబ్జా దారుల చెర నుండి విడిపించాలని డిమాండ్ చేశారు. ఇవన్నీ వదిలేసి చిరు వ్యాపారులపై ప్రతాపం చూపడం ఎంటన్ని విమర్శించారు. ఇ కార్యక్రమంలో బిఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ మోహన్ రెడ్డి, అధ్యక్షులు కళ్యాణ్, నాయకులు మధు, రామకృష్ణ, బాధిత రైతులు బాలు, నాగులు, పరుశరాములు, ఎంజా నాయక్, మల్లేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రారంభమైన హనుమాన్ శోభాయాత్ర

**కలం జ్యోతి చెన్నారావుపేట**

పాత మగ్దూంపురం ఈ కార్యక్రమం లో వెంగల రవీందర్ నానుమస కర్ణాకర్ నానుమస విరస్వామి సుంకరి రాజు నానుమస పవన్కళ్యాణ్ అరకాల పోనేష్ మరియు గ్రామ భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధల తో ఆరాధించారు







# కాళేశ్వరం కేసులో కేసీఆర్ కు నోటీసులు

- మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావు, ఈటలకు పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు
- వచ్చే నెల 5న విచారణకు రావాలని కేసీఆర్ కు ఆదేశాలు
- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణ లోపాలు, డిజైన్, నాణ్యత, ఆర్థిక, విధానపర అంశాలపై విచారణ
- విచారణలో కీలకంగా మారిన విశ్రాంత ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు వాంగ్మూలం
- కేసీఆర్ చెప్పినట్టే డిజైన్ మార్పు, నిర్మాణం చేశామని చెప్పిన వెంకటేశ్వర్లు
- 14 నెలల విచారణలో 200 మంది అధికారులను విచారించిన కమిషన్
- 25 మంది మాజీ ఐఏఎస్‌లతో పాటు ప్రస్తుత ఐఏఎస్‌లను విచారించిన పీసీ ఘోష్

**కలంజ్యోతి, హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టు కేసులో సంచలన పరిణామం చోటు చేసుకుంది. ఆ ప్రాజెక్టు అవినీతి, అక్రమాలపై విచారణ వేగవంతం చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. నెల రోజుల్లోగా విచారణ పూర్తిచేసి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చేందుకు వడివడిగా అడుగులేస్తున్నది. తుది దశ విచారణలో భాగంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావు, ఈటల రాజేందర్ ను ప్రశ్నించాలని నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు వచ్చే నెల 5న విచారణకు హాజరు కావాలని మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసింది. అలాగే జూన్ 6న ఎమ్మె



ల్యే హరీశ్ రావు, జూన్ 9న ఎంపీ ఈటల రాజేందర్ కు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. ఈ ముగ్గురు కమిషన్ కార్యాలయంలో విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. గత ప్రభుత్వ హయాంలో హరీశ్ రావు నీటిపారుదలశాఖ మంత్రిగా, ఈటల రాజేందర్ ఆర్థికశాఖ మంత్రిగా పని చేశారు. ప్రాజెక్టు నిర్మాణ పనులపై హరీశ్ రావును, ఆర్థిక పర అంశాలపై ఈటల రాజేందర్ ను ప్రశ్నించేందుకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రశ్నలు సిద్ధం చేసుకుంటున్నది. ఇందులో భాగంగా కమిషన్ ముందుకు వచ్చి వివరణ ఇవ్వాలని మంగళవారం సమన్లు జారీ చేసింది. వీరు హాజరయ్యేందుకు 15 రోజులు గడువు ఇచ్చింది. ఇదిలా ఉంటే కాళేశ్వరంపై ప్రభుత్వం వేసిన కమిషన్ గడువు ఈ నెలాఖరుతో ముగియనుంది. అయితే విచారణ తుది అంకానికి చేరుకున్న నేపథ్యంలో ప్రభుత్వం గడువును ఈ ఏడాది జులై 31 వరకు పొడిగించింది. ఈ క్రమంలో కాళేశ్వరం కమిషన్ నోటీసులు మాజీ సీఎం, మాజీ మంత్రులకు ఇవ్వడం రాష్ట్రంలో సంచలనంగా మారింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు, అవినీతి ఆరోపణలు రావడంతో జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలో కమిషన్ విచారణ కొనసాగిస్తున్నది. ఈ విచారణ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణ లోపాలు, డిజైన్, నాణ్యత, ఆర్థిక, విధానపర అంశాలపై దృష్టి సారించింది. ఇదీలావుంటే.. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగుబాటుపై పీసీ ఘోష్ గత 14 నెలలుగా విచారణ చేస్తున్నది. ఇప్పటి వరకు సుమారు 200 మంది అధికారులను విచారించిన కమిషన్.. 25 మంది మాజీ ఐఏఎస్‌లతో పాటు ప్రస్తుత ఐఏఎస్‌లను విచారించింది. విచారణలో భాగంగా అధికారులు, ఇంజినీర్లు పలుమార్లు కేసీఆర్, హరీష్ రావు, ఈటల పేర్లను ప్రస్తావించారు. డిజైన్ మార్పు మొదలు ఆర్థిక వ్యవహారాల వరకు వారు చెప్పినట్టే తాము నడుచుకున్నామని విచారణ కమిషన్ కు వివరణ ఇచ్చారు. వీరి వాంగూల్మం, ప్రాజెక్టు ప్రస్తుత దశను బేరీజు వేసుకున్న కమిషన్ కాళేశ్వరం ప్రాజెక్టులో అక్రమాలు జరిగాయని నిగ్గు తేల్చింది. ఇందులో భాగంగా డీపీఆర్‌లు ఒకలా.. క్షేత్రస్థాయిలో నిర్మాణాలు మరోలా ఉన్నాయని నిర్ధారణకు వచ్చింది. ప్రధానంగా బ్యారేజీల్లో నీరు నిల్వ చేయాలని కేసీఆర్ ఆదేశించారని ఈఎన్సీలు, ఇంజినీర్లు కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్ కు వివరణ ఇచ్చారు. అయితే పీసీ ఘోష్ విచారణకు మాజీ సీఎం కేసీఆర్ సహకరిస్తారా, లేదా...? కమిషన్ ఇచ్చిన నోటీసు ప్రకారం వచ్చే నెల 5న విచారణకు హాజరవుతారా లేదా.? అనే ఆసక్తి నెలకొన్నది.







# పదవికోసం పాకులాడే వ్యక్తి జీవన్ రెడ్డి..

- **జీవన్ రెడ్డి ఐదు సార్లు ఎమ్మెల్యే.. మూడు సార్లు ఎంపీ గా ఓటమి..**
- **జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు..**

**కలం జ్యోతి, జగిత్యాల:** పదవికోసం పాకులాడే వ్యక్తి జీవన్ రెడ్డి అని ,జీవన్ రెడ్డి ఐదు సార్లు ఎమ్మెల్యే.. మూడు సార్లు ఎంపీ గా కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తే అత్యధికంగా ఓటమి పాలైనది జీవన్ రెడ్డి ఓటమి పాలయ్యారని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మోతె పార్టీ కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు.
కాంగ్రెస్ పార్టీలో జీవన్ రెడ్డికి ఓ న్యాయం.. మిగతా వారందరికీ మరో న్యాయమా? అంటూ ప్రశ్నించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు బీఆర్ఎస్ నేతలకు ఆయన కండువా కప్పలేదా? అంటూ ఎమ్మెల్యే ప్రశ్నించారు. తన వెంట తిరిగి అనుకూలంగా పని చేసిన బీఆర్ఎస్ సర్పంచులు, ఎంపీటీసీలు, డీసీసీ ఛైర్మన్లు సహా చాలా మందిని కాంగ్రెస్‌లో జీవన్ రెడ్డి చేర్చుకున్నారంటూ ఆరోపించారు. తాను చేస్తే ఒప్పు.. మిగతా వాళ్లు చేస్తే తప్పన్నట్లు ఆయన మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. తనకు ఇవే చివరి ఎన్నికలని జీవన్ రెడ్డి చెప్పారని, మరి మీ స్థానంలో కొత్త నాయకత్వం రావొద్దా? అంటూ సూటిగా ప్రశ్నించారు. జీవన్ రెడ్డికి నీతులు చెప్పాలని అనుకోవడం లేదని, ఆయన హుందాగా నడుచుకుంటే బాగుంటుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చురకలు అంటించారు. గాంధీ భవన్ లో కూర్చొని ఇండిపెండెంట్ అంటున్నాడు. జగిత్యాల అంటేనే నేను అంటే మరి గతంలో పని చేసిన ఎమ్మెల్యేలు.. ఏమి చేయలేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు అయ్యాయని, ఎక్కడ లిఫ్ట్ ఇరిగేషన్.. చెరువులను నింపే ప్రయత్నం చేయలేదు. భూస్వాములు అని సంబోధిస్తున్నారు.. మేం ఏ అరాచకాలు చేయలేదే.. మమ్మల్ని ఎవరూ చంపలని చూడలేదే.. మేం ఊరు విడిచి వెళ్ళలేదు కదా అని చురకలు అంటించారు. మీడియా ముఖంగా మాజీ మంత్రి డి శ్రీనివాస్ కుమారుడు బిజెపి అభ్యర్థి అరవింద్ కు ఓటు వేయాలని చెప్పలేదా అని ప్రశ్నించారు. 2014 లో నైతికంగా గెలుపు నాదే.. ఏ నాడు అధికారం కోసం పాకులడలేదన్నారు. జీవన్ రెడ్డి ఇదే చివరి సారి అని చేపితే గెలిపించారు.2018 లో ప్రజలు నన్ను కుటుంబ సభ్యుడిగా అనుకుని భారీ మెజార్టీ తో గెలిపించారు. జెఎన్టీయూ నాచుపల్లి గుట్టలో.. న్యాక్ టిఆర్ నగర్ గుట్టల్లో పెట్టిండ్లు..రోడ్డు భవనాల శాఖ మంత్రి ఉండి సరైన రోడ్లు కూడా వేయలేదని, నేను కాపాడిన అని చెబుతున్నారు.. భూములు ఏం కాపాడారో చెప్పాలన్నారు. జగిత్యాల కు సేవ చేసే కుటుంబం నుండి వచ్చాను. ఎవరు ఏ అభివృద్ధి చేశారో జగిత్యాల ప్రజలు చూసే జీవన్ రెడ్డి ని ఓడగొట్టారు.. నన్ను గెలిపించారన్నారు. జీవన్ రెడ్డి అనుచరులు సోషల్ మీడియా లో అనుచిత వాక్యాలు చేస్తున్నారు. నేను అలాంటివి సహించను. సహనం కోల్పోయి జీవన్ రెడ్డి మాట్లాడుతున్నారు. ప్రజలు ఒప్పుకోరు. అనేక సార్లు జగిత్యాల ఎన్నికల్లో ఓటమి పాలైనారు. కుటుంబ రాజకీయం ప్రోత్సహించి, ద్వితీయ శ్రేణి నాయకత్వం లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర, దేశ అభివృద్ధికి సలహాలు ఇవ్వండి.. హుందాతనం కోల్పోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కొలుగూరు దామోదర్ రావు, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, గిరి నాగభూషణం, అడువల జ్యోతి లక్ష్మణ్, గుర్రాల రాజేందర్ రెడ్డి, నక్కల రవీందర్ రెడ్డి, గోలి శ్రీనివాస్, కోల శ్రీనివాస్, గన్నె రాజిరెడ్డి, ముస్కు నారాయణ రెడ్డి, సొల్లు సురేందర్, దాసరి ప్రవీణ్, అల్లే గంగాసాగర్, క్యాదసు నవీన్, ములసపు మహేష్,శ్రీరామ్ భిక్షపతి, శరత్ రావు, ముకీద్, వంశీ బాబు, అజాజ్, ,శ్రీనివాస్, రవిశంకర్, శేఖర్, శ్రీకాంత్, అంజన్న, అంజి రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బోధనా నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

## ప్రాంతీయ సంయుక్త సంచాలకులు సత్యనారాయణ రెడ్డి



**కలం జ్యోతి, నిర్మల్:** ఉపాధ్యాయుడు నిరంతర విద్యార్థి అని, ఎప్పటికప్పుడు తన బోధన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని విద్యాశాఖ వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఉన్నత పాఠశాలల్లోని వివిధ విషయ ఉపాధ్యాయుల జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాలను ప్రాంతీయ సంయుక్త సంచాలకులు సత్యనారాయణ రెడ్డి డి ఈ ఓ రామారావు తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ బోధనలను ప్రస్తుత కాలానుగుణంగా మార్చుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.ఇందులో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ 5 రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారని, ఇందులో అందరూ ఉపాధ్యాయులు పాల్గొని శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచించారు. ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా హాజరై తమ నైపుణ్యాలు మెరుగు పరచుకోవాలన్నారు.అనంతరం రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా జూమ్ సమావేశాన్ని ఉపాధ్యాయులతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నర్సయ్య, జిల్లా ప్రణాళిక సమన్వయకర్త ఎస్ రాజేశ్వర్, సహాయ గణాంక సమన్వయకర్త లింబాద్రి, శిక్షణా కేంద్ర బాధ్యులు, డిఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

## కలెక్టర్ అభిలాష అభినవ్

**కలం జ్యోతి, నిర్మల్:**
జిల్లాలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై నిషేధాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ నిషేధంపై మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణాన్ని ప్లాస్టిక్ తీవ్రంగా ప్రభావితం చేస్తోందని, ఇది మానవాళి ఆరోగ్యానికి మాత్రమే కాకుండా ఇతర జీవరాశులకు కూడా ముప్పుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. 120 మైక్రాన్ల కన్నా తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో స్టీల్ బ్యాంకులను ఏర్పాటు చేసి ప్లాస్టిక్ ఉపయోగాన్ని తగ్గించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మహిళా స్వయం సహాయక సంఘాల సహకారంతో ఈ కార్యాచరణను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. పంచాయతీ స్థాయిలో ప్లాస్టిక్ నిషేధానికి అనుగుణంగా తీర్మానాలు చేయాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వస్తువులను వేరుగా సేకరించి సెగ్రిగేషన్ చేయాలని, కలెక్టరేట్ లో ఇప్పటికే స్టీల్ నీళ్ల సీసాలను వినియోగంలోకి తీసుకొచ్చామని వివరించారు. నిషేధిత ప్లాస్టిక్ వస్తువుల తయారీ, విక్రయంపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఉల్లంఘించిన వారికి జరిమానాలు, వ్యాపార లైసెన్సులను రద్దు చేయడం సహా చట్టపరమైన చర్యలకు వెనుకాడరాదని అధికారులను హెచ్చరించారు. ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేస్తున్న సంస్థలను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళా సంఘాలు, యువజన సంఘాలు, ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామ సభలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం పెంచాలని అన్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జూట్, పేపర్ సంచుల తయారీ కేంద్రాలను మహిళా సంఘాలచే ఏర్పాటు చేయాలని సూచించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశుద్ధ నిర్వహణను మెరుగుపరచాలని, దోమల నియంత్రణకు ఫాగింగ్ యంత్రాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓలు రత్నాకళ్యాణి, కోమల్ రెడ్డి, జడ్పి సిఈఓ గోవింద్, డిఆర్ డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, రాజేష్ కుమార్, ఎంపీడివోలు, తదితరులు పాల్గొన్నారు.



# అంజన్న ఆలయానికి 2079 సీట్ల మ్యాట్ బహుకరణ

**కలం జ్యోతి , మల్యాల :** కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ ప్రాంతం చెందిన పలువు స్నేహితులు, ఆలయ ప్రాంగణంలో నడిచే భక్తులకు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని, భక్తుల సౌకరార్థం పొడువటి మ్యాట్ (కార్పెట్) బహుకరించారు. రూపాయల 2.5 లక్షలతో కొనుగోలు చేసిన 2079 ఫీట్ల మ్యాట్ ను ఇవాళ సాయంత్రం ఆలయ ఈవో శ్రీకాంత్ రావుకు అందజేశారు. ఇటీవల కొండగట్టు దర్శనం భక్తుల ఇబ్బందులను దృష్ట్యా మ్యాట్ అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూదన్ గౌడ్, డీఈ రఘునందన్, నాట్ డోనర్లు వెంకట సాయినాథ్, వరుణ్, రాజేశ్, పురుషోత్తం రెడ్డి, వెంకట్ నాయక్, కరీంనగర్ మాజీ కోఆప్షన్ నెంబర్ జమీల్, తదితరులు పాల్గొన్నారు.





# కొండగట్టులో ఘనంగా ప్రారంభమైన హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలు





కలం జ్యోతి , మల్యాల : కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఈరోజు నుంచి మూడు రోజులపాటు పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా భద్రాద్రి రామాలయ ఆలయ ఈఓ రమాదేవి , అర్చకుల తో కలిసి పట్టు వస్త్రాలు, తలంబ్రాలను, రాములవారి అక్షింతలను తీసుకరాగా, రామ భక్తుడైన ఆంజనేయుడికి గురువారం పెద్ద జయంతి సందర్భంగా ఆంజనేయస్వామిని అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. కావున భద్రాది ఆలయ ఈవో తీసుకువచ్చిన పట్టు వస్త్రాలను సన్నాయి మేళాలతో, డబ్బు చప్పుళ్లతో, కోలాటం చేస్తూ, భక్తులు ఆనందంతో చిందులు వేస్తూ ఊరేగింపు లొ పాల్గొని, ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.శ్రీ రామ భక్తుడైన శ్రీ ఆంజనేయుడికి పట్టువస్తాలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్వామి వారికి సమర్పించారు .ఆలయ ప్రధాన మండపంలో స్వామి వారి ఉత్సవ మూర్తులకు, కలశ పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం యాగశాలకు పల్లకి సేవలో ఊరేగించి యాగశాల మండపం నందు ఉచ్చామూర్తులను యాగశాల యందు ప్రతిష్టించారు . ఈరోజు నుండి 22 గురువారం వరకు హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలు జరగనున్నాయి . సోమవారం రాత్రి నుండి దీక్షపరులు,సామాన్య భక్తులు కొండపైకి తరలివచ్చారు. దీక్షపరులు మాల విరమణ చేసి, స్వామివారి కి విరుముడులు అప్పజెప్పారు .

**అంజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు భద్రాది ఈవో, స్థానిక ఎమ్మెల్యే**

శ్రీ ఆంజనేయ స్వామిని మంగళవారం భద్రాది ఆలయ ఈఓ రమాదేవి, స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దర్శించుకున్నారు.స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, హనుమాన్ జయంతి ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా విచ్చేసిన భద్రాది ఈవో, ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు శాలువాతో సత్కరించిన అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో శ్రీకాంత్ రావు,ఆలయ ప్రధాన అర్చకులు జితేందర్, మారుతి , ఉప ప్రధాన అర్చకులు చిరంజీవి, స్థానాచార్యులు కపిందర్ , రాము, లక్ష్మణ్, పవన్, అనిల్ , వెంకటేశ్వర్లు,అధికారులు అశోక్ కుమార్ , సునీల్ , హరిహర నాథ్ , రాజేందర్ రెడ్డి , సుధాకర్ రెడ్డి , సిబ్బంది , పార్టీ శ్రేణులు పట్టిన శ్రీనివాస్ గౌడ్, శంకర్, కత్తి రాజు, చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సంత ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

**కొండపైకి వచ్చే భక్తులకు ఫ్రీ బస్సు సేవలు**

పెద్ద జయంతి ఉత్సవాల నేపథ్యంలో కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దర్శనానికి వచ్చే దీక్షపరులకు, భక్తులకు ఆర్టీసీ డిపార్ట్మెంట్ ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించింది . కొండ దిగువ నుంచి కొండపై వై జంక్షన్ వరకు భక్తులు ఫ్రీ బస్సు సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారు . ఈ సందర్భంగా భక్తులు ఆర్టీసీకి కృతజ్ఞతలు తెలిపారు.కాగా, పలువురు కాలినడకన వచ్చే భక్తులకు ఫ్రూట్స్ వాటర్ బాటిల్స్ అందజేస్తున్నారు .

**ప్రసాదం కౌంటర్ల వద్ద భక్తులు ఆగ్రహం**

స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులు , దీక్ష పరులు ప్రసాదం కౌంటర్ల వద్ద చాలా సమయం పడుతుందని అసహనం వ్యక్తం చేశారు . అధికారులు ప్రసాదం కౌంటర్లు ఏడు ఏర్పాటు చేసినప్పటికీ రెండు ప్రసాద కౌంటర్లే ఓపెన్ చేశారని భక్తులు వాపోయారు. స్వామివారి దర్శనం కంటే ప్రసాదం కౌంటర్ల వద్ద ఎక్కువ సమయం పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు .

**కొండగట్టులో భక్తుల రద్దీ**

కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. అర్చకులు స్వామివారిని అభిషేకించి, పూల మాలతో అలంకరించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. ముందుగా భక్తులు తలనీలాలు సమర్పించుకొని, ధర్మగుండములో పుణ్యస్నానాలు ఆచరించి క్యూ లైన్ గుండా స్వామివారిని దర్శించుకున్నారు .దింతో అనుబంధ శ్రీ బేతళ, శ్రీ రామ అలయాలలో భక్తులతో కికిటలాడయి. ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పర్యవేక్షిస్తున్నారు .

**ఆలయ పరిసరాలను పర్యవేక్షించిన ఎస్పీ**

శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ సోమవారం సాయంత్రం జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ పరిసరాలను, కోనేరు, కొత్తగా నిర్మించిన జిఐ షెడ్డును పరిశీలించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులకు సూచించారు.

**కోనేరులోని నీటిని తొలగించి శుద్ధి చేసిన సిబ్బంది**

పెద్ద జయంతిని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆలయ కోనేరు నీటిని రోజుకు 3సార్లు శుద్ధి చేశారు. ఉదయం 7గం.పగలు 2గం. సాయంత్రం 6 గం.ఇలా రోజుకు 3సార్లు నీటిని తొలగించి, బ్లీచింగ్ తో శుద్ధి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కోనేరులో నీటితోపాటు పక్కన నల్లాల ద్వారా భక్తులు పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. ఫోటో :












## కొండగట్టు - జగిత్యాల ప్రధాన రహదారి పై ప్రమాదం

**కలం జ్యోతి, మల్యాల :** కొండగట్టు జగిత్యాల ప్రధాన రహదారిలో రోడ్డు ప్రమాదం జరిగింది . వరంగల్ డిపోకు చెందిన ఎలక్ట్రికల్ బస్సు కారును ఢీ కొట్టింది . దీంతో కారు వెనుక భాగం నుజ్జు నుజ్జు అయ్యింది . ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు . ఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు . కొండగట్టు పెద్ద జయంతికి వచ్చే భక్తులు జాగ్రత్తగా రావాలని పోలీసులు సూచించారు .



## చిరుతల రామాయణం నటకప్రదర్శను ప్రారంభించిన గౌరవ మాజీ ఎంపిపి రమణరెడ్డి

**కలం జ్యోతి ఇల్లంతకుంట** మండలం లోని వెంకట్రావుపల్లె గ్రామంలో చిరుతల రామాయణం కథ నాటక ప్రదర్శనను మంగళవారం మాజీ ఎంపీపీ శ్రీ వూటుకూరి వేంకటరమణా రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ,గ్రామ ప్రజలు, భజన భక్తులు , పవనసుత భక్త బృందం పాల్గొన్నారు.



# షూటింగ్‌లో గాయపడ్డ రాశి ఖన్నా



ప్రముఖ నటి రాశి ఖన్నా ఒక సినిమా షూటింగ్‌లో గాయపడినట్లు తెలుస్తుంది. ఈ విషయాన్ని ఆమె స్వయంగా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా అభిమానులతో పంచుకున్నారు. షూటింగ్ జరుగుతుండగా జరిగిన ఒక ఘటనలో ఆమె ముఖానికి మరియు చేతులకు స్వల్ప గాయాలైనట్లు తెలుస్తోంది. ఇక గాయలకు సంబంధించి కొన్ని ఫొటోలను పోస్ట్ చేశారు. ఈ ఫొటోలలో రాశీ ముఖంపై చిన్నపాటి గీతలు, చేతులపై కమిలిన గుర్తులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కొన్ని పాత్రలు మనల్ని అడగవు. వాటిని చేయాలంటే నీ శరీరం, నీ శ్వాస, నీకు తగిలే గాయాలు అన్నీ ఇవ్వాలి. నువ్వు ఒకసారి తుఫానులా తయారయ్యాక, ఉరుము వచ్చిన భయపడవు. త్వరలో రాబోతుందంటూ" రాశీ పోస్ట్ చేసింది. అయితే రాశీ ఎందులో నటిస్తుంది అనేది మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. రాశి ఖన్నా త్వరగా కోలుకోవాలని ఆమె అభిమానులు ప్రార్థిస్తున్నారు.

